15-1-18-

కైఫియ్యతు సూరపురం సంస్థానానికి జ్యేష్ఠసాంప్రదాయం।
అయిన గుడిపుంట సంస్థానం రాజుల వంశావళి మొదటైన
కైఫియ్యతు సారాంశం। వెంకట్రావు మమస్తాకవర్తి కాలన్
మకెంజి సర్వేయర్ జనరల్ ౧౮౦౦ సంవత్సరం॥— — — .

Restored in 1943—43 from a Ms of Mackenzie Collection
No 15-1.18 by Sri K. Seshacharlu Temporary Copyist

సురపురం రాజులు
వారి
చరిత్రాంశములు

I

I వార్నకులు.. ఈ అన్వయమున సువాయుడు ఈవంశమున పరకాలనాయుడు, ఈ అన్వయమున కోసలనాథుడు॥— . . ॥ ఇతనికి కోసలరాజు అని అభిదానంకల్గి వుండగా గ్రంథాలు చేసేక వులు సురపురములో, కోసల అనే దిశబ్దం గ్రంథాలకు స్రా సంకూడదు అని కోసలరాజు అనే అభిధానం తో గ్రంథాలు చేసినారు. అయితే పూర్వప్రసిద్ధి కోసల నాథుడు గనుక ఇతని నుంచి కింద ప్రాచీన రాజులకు కోసలవంశం అని నామాభిధానం కలిగెను. గనుక ఇతని వంశంబున.॥

ఈ అన్వయమున వీర బమ్మనాయకుడు॥— ఇతడు కృష్ణా తుంగభద్రా నదులకు దక్షిణాదేశం యందు దివ్యతిలపతి అయిన ౧. కంచి, ౨. శివకంచి, ౩. కళసపాక, ౪. తిరుమలిసర దేశగతి చేస్తూ వుండెను. ఇతని కొమారుడు సింగప్పనాయక ఇతని పేరు నృసింహప్పనాయకుడు॥

॥౨॥ సింగప్పనాయకుడు॥- ఇతడు పిత్రార్జితమయిన, కంచి, శివకంచి, కళసపాక, తిరుమలి స్వస్థలంయందే వుండెను. ఇతని కొమారుడు వడియరనాయక ఇతని పేరు వడియప్ప॥

శ్రీ నె ౩॥ వడియప్ప॥-. ఇతని తండ్రి వుండిన స్థలంయందే వుండెను ఇతని కొమారుడు కల్లప్పనాయకుడు॥ ॥ నె ౪॥ కల్లప్పనాయకుడు॥—. ఇతడు పూర్వం కంచిదేశం విడిచి అక్కడనుంచి మాలెల్లపట్టణానికి వచ్చి అక్కడ పరదేశ ముఖ్య మిరాశీ సంపాదించి అక్కడనుంచి పరితాపుడ్డ నున్నం, సంగావల్లి, కాదమల్లిన్ని, పరదేశగతి మిరాశి సంపాదించి అక్కడనుంచి సారంగకొలను అనే స్థలానికి వచ్చి దిగిరి. అప్పుడు వీరి వెంబడి వుండిన జనం ౧౮౦౦ నూరు లేగో వుల మందలు కొలిచి గొల్లలూన్ను. ఇతని కొమాళ్లు ౧ పెదహొన్నినాయక ౨॥ చిన హొన్నినాయక ౩॥ ఇమ్మడి హొన్నినాయక ౪॥ ముమ్మడి హొన్నినాయక- ॥౫॥ సోజమ హొన్నినాయక ౬॥ కరి హొన్నినాయక ౭॥ బిల్ల హొన్నినాయక

ఈ ప్రకారం సుత సప్తకము తో అక్కడ నుంచి సన్యాసి రూపం దాల్చి తు..

జ్ఞానికి పోయిరి. అక్కడ యెరుమంది జైనులు దేవగతి చిరాణి చేస్తూ వుండగా జైనసప్తకము
రాశి ఆక్రమించి అక్కడ వుండగా, ఇందులో కల్లప్పనాయకునికి మారులు సుతసప్తక-
ములో ౧॥ కరి పాశ్చినాయక॥ ౨॥ బిలుపాశ్చినాయకు వీరు ఇద్దరు దక్షిణదేశం తిరుపతికి
పోయిరి. కాదవ సుతపంచకములో తుంబళం యందు వుంది. అక్కడ గోవుల మందలలో
౨॥ శింగలీకం ౧॥ జైడసంకర అనే కోడెలు పోట్లాడి చంపగా. ఇందులో జైడసంకర అనే కోడె
దేవగతిని పొందెను. ఆ సమయమందు కల్యాణి నుంచి ఒక జంగం విరక్తుడైన వాడు వచ్చియుం
డగా అతనితో కల్లప్పనాయకుడు చెప్పినది యేమంటే॥

ఈ గతించిన కోడెను మీరు బ్రతికించవలెను. వీరు మహాత్ములు అని చెప్పినం
తట ఆ జంగం అనేగదా ఇటువంటి దైవకృత్యం పశువులు మానవులచేత కాదేరవు. అని చెప్పినంతట అ
ప్పుడు కల్లప్పనాయకుడు నేను బ్రతికిస్తాను అని శపథం చేసి పేడ తెప్పించి అది అంతా భస్మం
చేసి గతించిన కోడెకు సర్వాంగం పేపనం చేసి యెదురు బండల పాలు కోడె మీద పోసి పరశైవుడు
గనుక బసవేశ్వరుని పేరు తీసుక ధ్యానం చేసినంతట దైవగతిని పోయిన వృషభానికి జీవం వ
చ్చి వేచి రంకె యవేస్తూ నిలిచెను. అప్పుడు సంతోషపరుడై తుంబళం యందు వుండే బసవశం
కరుని పేరిట పొగడించెను. అప్పుడు సమస్తజనం ఆశ్చర్యాన్ని పొందిరి. అక్కడ తమ గోవుల
మందలలో త్రికాలం పాడి యిచ్చే గోవు వుండగా ఆ గోవు పగలు ఆ[illegible]వులలో మేసి వచ్చి రా
(త్రి) మందకు వచ్చిన మీదట పాలు పిండేటందుకు పోతే యెంత మాత్రము స్తనాలు వేకుండా
పోతూ వచ్చెను. ఈ ప్రకారం కొన్ని దినములు జరిగిన పిమ్మట గోవును పరీక్ష చెయ్యవలెనని
మనసా త[illegible]ంచి అడవికి గోవులు పోయిన పిమ్మట తాను పోయి ఆ గోవు వద్దనే వుండ
గా అరణ్యంలో ఒక పుట్ట వుండగా ఆ పుట్ట మీద గోవు పోయి నిలబడినంతట పుట్టలో
నుంచి బాల రూపంగా బాలుడు వచ్చి నోరు తెరుస్తే ఆ గోవు స్తనాలు త్రవిస్తూ వుండెను

ఈకల్లప్పనాయకుడు చూచి గోవువెనుక నుపోయి ఆబాలుని పట్టుకొని
నీవుయవ్వరు యథార్థము చెప్పుమని అడిగినంతట ఆ బాలుడు అనిన దేమంటే నేను
వెంకటేశ్వరులను నీకు మెచ్చితిని నన్ను కొలువ మన్నావు. ముందర మీకు రాజ్యం ప్రాప్తి అ
వుతుంది అని చెప్పిన మీదట అంజలి ఘటించి భక్తి విశేషంబుల తోటి మాకు రాజ్యప్రా
ప్తి అయితే నేను భక్తుల ముఖ్యవుతాము అనినంతట భగవంతుడు అంతర్ధానుడా
యను. అక్కడ కపిధ్వజం వేయించి తుంబులం నుంచి ఆ ఐదుమంది కాపుల్లున్న
తాను ఇంకా కొన్ని గోవులు మందలతో గంగావతి అనే గ్రామానికి వచ్చి, అక్కడనుం
చి తావరగిరా అనే స్థలానికి వచ్చి కృష్ణాతీరం ముదగల్లు అడవులలో గోవుల మేపు
తా వుండగా ముదగల్లు కిల్లేదారుడు ముస్తాఫ మీను దుర్వార్తిని విని పి గోవులు మా అ
డవులలో మేసిన దానికి పులవర్రి ఇచ్చి పొమ్మేది. అని విని పించినంతటకు కల్లప్పనా
యకుడు పులవరి ఇచ్చేది లేదు అని చెప్పినంతట ముదగల్లు కిల్లేదారుడు ఆగ్రహిచి
డై 100 గుర్రాలున్ను 3300 కాలుబలముతో వచ్చి గోవులు తీసుకపోతూవుండగా
3. ఆ ఐదుమంది కాపుల్లతో చేరుకపోయి వారితో యుద్ధం చేసి [illegible]
లాయన [illegible] కిల్లేదారుని నగారనున్ను నిశానిని తీసుకొని గోవులు అన్ని తిరిగించుకొని
వెళ్ళె వచ్చిరి. పిమ్మట ముదగల్లు కిల్లేదారుడు ముస్తాఫఖాను దుఃఖంతో వెళ్ళి వచ్చి కల్లప్పనాయ
కుని శరణు ముఖ్యవారి ఐదుమంది కాపుల్ల[illegible] నమస్కారము చేసుక మీరు నిండా ప్రబలులు.
మీకు మా తాలూకాలో మిరాశి ఇస్తాను. మా నగరా నిశాని ఇప్పించవలసినదని అని వారికి సమా
ధానం చేసుక ఆ ఐదుమంది కాపుల్లలో కల్లప్పనాయన్ని ముదగల్లుకు పిలుచుక వచ్చి ముద
గల్లు తాలూకాలో సర్దేశగతి మిరాశి చేసి ఇచ్చెను

అక్కడ కల్లప్పనాయకుడు నొసలవంశం వారు గనుక [illegible]

ఆ భీభాసంలో పేట నిర్మాణంచేసి తుంబళం యందు వుండిన పాము వరాహముల సుతె ప్పించి
పేటయందు దేవళం కట్టించి అందులో విగ్రహాన్ని వుంచెను. త్సవాటి మొదలైనవి చేయించి
తదనంతరం అక్కడ నుంచి ముదిగల్లు తాలూకు వయిప్పరి పోలభావిగ్రామానికి వచ్చి వుంది
అక్కడ నుంచి ముందర అరణ్యంలో వచ్చేదేరి అక్కడ వీరి అయిదుమంది కొమాళ్లు అయి
దుజగతులున్న అయిదుగురి పేరట అయిదు భావులున్నని నిర్మాణంచేసి అయిదు
భావి అనిగ్రామం కట్టుక అక్కడ వుంది. అక్కడ కొన్నిదినములకు కల్లప్పనాయకుడు స్వర్గ
స్థుడాయెను॥— తదనంతరం ఇతని అయిదు మంది కొమాళ్లు వకరితో
వకరికి పడక గ పెద్ద హన్నినాయకుడు కోడికల్లు రాయన పాళెనికి పోయి అక్కడ దేశగ
తి మిరాశీ సంపాదించుక అక్కడనే నిలిచెను. ౨॥ ఇమ్మడి హన్నినాయకుడు హొంతూరికి
పోయి అక్కడ నుంచి కోసిగికి వచ్చి అక్కడ దేశగతి మిరాశీ సంపాదించి అక్కడనే వుండెను.
౩॥ వయిమ్మడి హన్నినాయకుడు భీమరథీ నదీతీరం రర్ద వాడనికాళ
కూరుకు వచ్చి అక్కడ నుంచి బిరుదుకోటకు పోయి అక్కడ దేశగతి మిరాశీ సంపా
దించి అక్కడనే నిలిచెను॥ (౪) సౌజంగు హన్నినాయకుడు కాళగినిడి గుండికి
పోయి అక్కడ దేశగతి మిరాశీ సంపాదించి గూళదుర్గా అనే గ్రామంయందు వుండెను.
౫॥ కాదువబిన హన్నినాయకుడు॥— ఈ రాజు అయిదు భావి నుంచి వచ్చిన తదనంత
రం కౌకూరి వద్ద వుండే నల్లగుట్టలలో వేటమార్గం వచ్చి దేశముకౌకూర అనే పట్నమింద
విడిచెను. ఆ కౌకూరదేశం మీద తిరుగబడి కొట్టినందున చూచి యెటువంటి పస్తులుడే
గకు తెలువవలసినది. ఆ యటువంటి దేశకు కౌకూర తిరుగబడినది ఇది ఆశ్చర్యం అనిన్నూ
మిమా హత్యాం ఇది నిండా పౌరుషం గలిగిన చోటు అని తలంచి ఆ స్థలం యందు గ్రామం
పొడుబడి వుండగా చక్కగాని నిర్మాణంచేసి యెడు మంది పిలఘం [illegible]

కంటెస్తూ వుండగా వారిని వధచేసి అక్కడ తమకులస్వామి అయిన సోమేశ్వరుని స్థాపనచే
4 సి ఆశ్రమించుక అక్కడ ఉండు గుర్రపువులున్న ౩౦౦ కావివుండిని జమచేసుక అక్కడవుం
డిక త్త్రత్యంచేసినది. ౧॥ కంచినకరకర్కల్లయందు బిజాపురం పాదుషవారితట్టు నుంచిఆ
వులు పొందిదారుడు వుండగా అతనిమీదపోయి యుద్ధంచేసి జయముపొంది అతనికంచు
నగారా నన్నమాంయము రాతబూన్ను వకగల్లమూడు తీసుకవచ్చి కెకేరిచేరెను.

౨॥ తదనంతరం ముదగల్లుదేశాయి బవోరిబసవంత్రావు అనేవాడు కసు
బాదేవాపురంలో వుంటేసకలదేశంరాజ్యంచేస్తూ వుండగా అతనిమీదపోయి యుద్ధంచే
సి వానిని సంహరించేసి అక్కడినుంచి కెకేరికి వచ్చిచేరెను. ఇతనినుంచి ఈనదు--
--నానికి బిలారి అనే బిరుదాంకితంగ్గెను అని అంటారు. ఈప్రకారం రెండు రాజకార్యా
లు ఇతడు చేసినా ~~[illegible]~~ గమ్మ అనేవానిని వివాహంచేసి కానినందున ఇతనికి పోలినాయ
కుడు -- ౧. ఈరాజు ప్రతాపవంతుడునిన్ని అనిపించుక కెకేరరాజ్యమందు నేర్దైవగతిని
బొందెను ॥- నెం ౬॥. పోలినాయకుడు॥--. ఇతడు తండ్రివుండినకెకేరమికాణ్యం
దు వుండి ఈరమ్మ అనే ఆమెను వివాహంచేసుకొనినందున ఇతనికి పెదసోమనాయకు
డు అనేకుమారుడుకలిగినంతట ఇతడుదైవగతిని పొందెను॥ -.

నెం ౭॥ పెదసోమనాయకుడు॥--. ఇతడు తండ్రివుండినకెకేరయందు
వుండి నాగమ్మ అనేవానిని వివాహంచేసుకొనినంతట ఇతనికి పరసింగనాయకుడుకల్గెను.
తదనంతరం కాలంచేసెను॥-॥ నెం ౮॥ అయిరసింగనాయకుడు॥ ఇతడు తండ్రి
వుండినకకేరయందు వుండియల్లమ్మ అనేవానిని వివాహంచేసుకొనినంతట ఇత
నికి ~~పెరజంటి~~ మదిరి నాయకుడుకల్గెను. తర్వాత స్వర్గస్థుడాయను॥--.

నెం ౯॥ ~~ఇమ్మడి~~ మదిరినాయకుడు॥ ఇతడు తండ్రివుండినక…

ష్టళంయందు వుండి వెంకమ్మ అనే వానిని వివాహంచేసుకొనినందున ఇతనికి వీరభద్రినా యకుడుకల్గెను. తర్వాత స్వర్గస్థుడాయెను॥— నెం॥౧౦॥ వీరభద్రినాయకుడు॥—

ఇతడు పెద్దలు సంపాదించిన కైకేల మిరాశియందువుండి అక్కడినుంచి దక్షిణం కృష్ణానదిదాటి ౩ కోసుల సుదిగుంట వద్ద అరణ్యం వుండగా అక్కడ తివులమంద వేయించి అక్కడ వుండిన రాయకోట జమీందార్ నుండి కొంత భూమి ఇప్పించుక అక్కడను కైకేల లోను వున్నవుంటూ వుండెను. ఇతడు మారుతమ్మ అనే వానిని పాణిగ్రహణం చేసుకున్నందున ఇతనికి చిన సోమనాయకుడుకల్గెను. తదనంతరం స్వర్గస్థుడాయెను॥— నెం॥౧౧॥ చినసోమనాయకుడు॥— ఇతడు తండ్రి వలెనె మిరాశి అనుభవించుచు కైకేలయందు వుండి అక్కడ ౧ కాటమ్మ ౨॥ గంగమ్మ అనే వారిని ఇద్దరిని వివాహంచేసుకొనినంతట ఇందులో గంగమ్మ అనేవారికి సంతానలేక పోయెను. కాటమ్మ అనే వారికి పెదసామినాయక ఇతని పేరు పెదసామినాయకుడు గల్గినంతట ఇతడు దైవగతిని పొందెను॥—.

నెం॥౧౨॥ పెదసామినాయకుడు॥ ఇతడు కైకేలయందు వుండి అక్కడ నకమ్మ అనే వానిని వివాహంచేసుకొనినందున వీరికి ౧॥ దేశాయి జక్కప్పనాయకుడున్ను ౨॥ చిన్నసోమప్పనాయకుడున్ను వీరు ఇద్దరు కొమాళ్లు కల్గివుండగా వీరికి వివాహంచేసినది. దేశాయి జక్కప్పనాయనికి వెంకమ్మ అనే కన్యకను తెచ్చి వివాహంచేసెను. ౨॥ చిన్నసోమప్పనాయనికి నాగమ్మ అనే వానిని వివాహంచేసి తదనంతరం స్వర్గస్థుడాయెను॥—.

నెం॥౧౩॥ దేశాయి జక్కప్పనాయకుడు॥. ఇతడు కైకేలగ్రామమందు వుండి ౧ ప్రైంచబాళ్ళ ౨॥ కైకేల. ఈ రెండు సమ్మతులు దేశగతి మిరాశి సంపాదించి దేశాయి జక్కప్పనాయకుడు అనే అభిధానంలో వుండగా ఇతనికి ౧ గద్దెలింగనాయకుడు

న్ను ౨॥ గద్దిబండి నాయకుడున్ను, వీరు ఇద్దరు కొమాళ్లు కలిగిరి। ఇతని తమ్ముడైన పెద్ద
సోమప్ప నాయనికి సంతానం లేకపోయెను। ఈప్రకారం వుండి కొన్ని దినములకు స్వర్గస్థుడాయెను॥

నెం॥ ౧౪॥ గద్దిలింగ నాయకుడు॥ — ఈరాంబొన్ను ఇతని తమ్ముడు గద్ది
పిడ్డి నాయకుడున్ను వీరు ఉభయులు కలిశి కెర్రి మిరాశీయందు వుండి గద్దిలింగ
నాయకునికి ౧ కొండా నాగత్తి ౨॥ భోగవ్వా ౩॥ లిమ్మవ్వా॥ ఈప్రకారం ముగ్గురు భార్యలువుం
డగా ఇందులో సంతానం అయినది। ౧॥ భోగవ్వయందు॥ ౧॥ పెదసోమప్ప॥ ౨॥ జక్కప్ప॥ ౩॥
జెడిసోమప్ప॥ ౪॥ పామినాయక వాగిసగిరికి దత్తుడు॥ ౫॥ చినసోమప్ప॥ ౬॥ గూళెసో
మప్ప॥ ౭॥ గుడ్డిసోమప్ప॥ — ఈప్రకారం సుతసప్తకం కల్గిరి ౨॥ లిమ్మవ్వయందు॥ ౧॥ లింగప్ప
౨॥ గొజ్జాయసోమాంబ॥ ౩॥ కరిలింగప్ప॥ ౪॥ హనాది సోమప్ప॥ ఈప్రకారం కలిగి వుండగా
ఈవల్లు గురుబిన్ను ఖాన జాదాలు అని అభిధానం। అదియేలాగంటె, ఖాసా భార్య భోగవ్వ
చెల్లెలు తిమ్మమ్మ తల్లిగారి ఇంటి నుంచి అక్కను చూచేటందుకు వచ్చి వుండగా ఆవర
కు వివాహం కాక వుండెను। ఆమెను ఈ లింగ నాయకుడు గాంధర్వ వివాహం చేసుకొని
నందున ఆమెకు పుట్టినవలు గురుకొమాళ్లు ఖాన జాదాలు అని మర్యాదకు తక్కువ అయిరి।

జ్యేష్ఠ భార్య కొండా నాగవతికి సంతానం లేకపోయెను। గద్ది పిడ్డి నాయని
కి ౧ అమ్మవ్వా ౨॥ హాణమానాగతి అని ఇద్దరు భార్యలు వుండి వీరికి సంతానం లేకపోయెను
ఈప్రకారం అన్నతమ్ములు గద్దిలింగ నాయకుడున్ను, గద్ది పిడ్డి నాయకుడున్ను అభే
దంలో కెర్రి మిరాశీయందు వుండగా గద్దిలింగ నాయకుడు ఇప్పుడు సురపురం కం
దనకిచే కెంభావి సంస్థానంలో పొబ్బాళ అనే గ్రామం జహాగీరు సంపాదించి నాదే
అల్లి బాదుషా హజారి షరవానా ౧౦౩౧ ఫసలి మొహరం ౨ జుమాది వ్వలు తారీకు ౧౧ రోజు
న తాకీదు చేయించుకొని కెర్రి మిరాశీ ఈ జాగీరు గ్రామం అనుభవిస్తా వుండగా

తాతాలేట్టి... లా ముష్గరుక లిశ గట్టిలింగి నాయకుడు నిండా పరాక్రమం కలిగినవా
డు ఇతని బలం సంపాదించు కాని మన వద్ద వుంచుక ఇతని తుండా గొల్లపల్లె నాయ
కనా తిని తలంచవలశినది అని అప్పుడు లింగి నాయకున్ని పిలుపించి మేదినరాయుతో
టు పరగణాలో సరదేశగతి మిరాశి ౧౦౬౦ ఫసలిలో వ్రాసి యిచ్చి ఇందుకు మమ్మళి
న్రా మం, రేకులచెరువు అనేదిన్ని.. మేదినరాయకోబుయందు నాలుగు తూ
ములకేగది భూమిన్ని ఇంకా జు విరాదాలే ప్రకారం. నాటు కి పది వరవాలబా-
వృవదరుసు మము వెయిరప్పై నవిద్రాసియిచ్చిత మవద్ద వుంచుకొని నపిమ్మట గట్టిలింగినా
యకుడు తమ కులస్తుల షౌజు వుంచుక గొల్లపల్లె నాయకుడున్ని కొట్టి ఆగ్రామం
7 అంతా నాబూదుచేసి నాయకవాడికి వడిచె మిరాశి ౧ మొదగల్లులాలాంకు ఇంకా
౪౨౻ కరదకల్లు ౧ ౩౻ గసూగూరు ౻౮౻ కెల్లూరు శాసమ్మతుల మెలనావలిన్ని ౧౻ మొట్టూ
రుకొడ్డరికె మున్నా ౻౬౻ తావరగిరి మెలకావలిన్ని ౻౩౻ ఇకారక వుతాళం ౻౮౻ ౭ న్ని
పరగణాల సరదేశగతి మిరాసీన్ని ఆతాలూకాల చవిరాదాం ౻ కుండా సంపాదించి
సా ప్రకారం రాజీనామాలు తీసుకరణపొంది కుర్తి గుడిగుంటయందు వుండి కనకగి
రి పెద్ద వుడుచ నాయకుని గ్రామాలు ౧ పెయిన్నేవాళ్లు ౨౻ ముర ఊరి ౩౻ భూపు
రం ౻౮౻ పూలభావి ౻ కోనాలు మున్నా వరాలు గుడిగుంటస మీపం వుండగా ఆగ్రామాల
కు పోయివచ్చుడి వేసినందున కనకగిరి దొరచనాయనికి కోపతే మానం తెలిశితనే
న్యం లో రెండుకోసులు అంతరం కరడకల్లుకు వచ్చిన మీదట వుడచనాయని షౌజు
భారీ వున్నదని గట్టిలింగినాయకుడు తనతమ్ముడైన గట్టిపిట్టినాయన్నికు మ్మనువి
లుపించగా ఆతడు తగిన మూకలతో వచ్చిన పిమ్మట వుడచనాయనికి లింగినా
యనికి పెయిన్నెవాళ్ల మైదానంలో నిండా యుద్ధం నడిచి కనకగిరి వారి తట్లు

౩౦౦ మంది మాతుపైతే. అప్పుడు పుడచ నాయకుడు తన సైన్యంలో కూడా మురగల్లతా లో కుదిగ్గి నాయకుని భావి పర్యంతం పారిపోయెను.

లింగి నాయకుడు ఇతని వెంట తగిలి దిగ్గినాయకుని భావి పర్యంతరము పోయెను. అక్కడ నుంచి పుడచ నాయకుడు అవతల పలాయనం అయినందున అతని తరిమి లింగినాయకుడున్ను, పిడ్డి నాయకుడున్ను. ఉభయులు పెనుకొండ్లకి వచ్చి నాలుగు గ్రామాలు రాశా వేసుక అక్కడి నుంచి అన్నతమ్ములు ఇద్దరు కూడి గుడి గుంటకు వచ్చి ఇతని తమ్ముడైన హాజన గిరి గడ్డి పిండి నాయకుడుకు. మ్మకు వచ్చినందున నేమెదిన రాయకోట పరగణాలో బెల్కుదొడ్డి అనే గ్రామం ఇం కాక సుబాము వంజా కూరులులో నాలుగు తూములలో నడి భూమిన్ని ఇం గాక స్థళ కావలి అనే దిన్ని కాప్రకారం మిరాశి చేసి ఇచ్చి గడ్డి పిడ్డి నాయనికి సెలవు ఇచ్చి పంపించెను.

గడ్డి లింగి నాయకుడు గుడి గుంటలో వుండి పరదేశగతి మిరాశి నుభవిస్తూ వుండెను. గడ్డి పిడ్డి నాయకుడు అన్నతో సెలవు తీసుక పోయి బవాని బసవంతరాయని వంశీకులు దేవాపురంలో వుండి. దేవాపురం సమ్మతు జమాగిరు అనుభవిస్తా నిండా ప్రసిద్ధిలో వుండగా గడ్డి పిడ్డి నాయకుడు వారి మీంద
8 పోయి ముట్టడి వేసి దిక్కు అయిన ఈ లింగి నాయన్నకు మ్మకు పిలువించినంతట లింగి నాయకుడు కొంత ఫౌజుతో తమ్మునికి కుమ్మకు పోయి దేవాపురంలో వుండే వారితో యుద్ధంచేసిట వారి బసవంత రాయని వంశీకులను కొట్టివేసి దేవాపురం సమ్మతు రాశా వేసుక వారి వగరి కిందచేసుక అన్న అయిన లింగి నాయనికి సెలవు ఇచ్చి పంపించేటప్పుడు దేవాపురం సముతులో దికవతి మెట్టు అనే గ్రామము మున్న కొంత భూమిన్ని ఇచ్చి పంపించెను. లింగి నాయకుడు గుడి గుంటకు వచ్చి సుఖంగా పరదేశగతి

మిరాశి చేస్తూ వుండెను. నల్లపిడ్డనాయకుడున్ను, ఇతని కొమారుడు పాపినాయకు
డున్ను వాగినగిరిలో వుండి కొంత ఫౌజు కూర్చుక నవాపురం దుర్గం మీదపోవలెనని
ప్రయత్నం చేస్తూ వుండగా, ఇంతలోగా అరకటి జమీందారుడు ఉర్ధందరావు తానే
వారు వాగినగిరికి వచ్చి నవాపుర రాజ్యం సరదేశగతి మిరాశి వ్రాసియిచ్చి పిడ్డనాయ
కుని ఫౌజులో పోయి మోసంతో నవాపుర దుర్గం తాకావేసియిచ్చెను.

తదనంతరం పిడ్డనాయకుడు నవాపురంయందు రాజధాని చేస్తూ
వుండి లింగినాయకుడున్ను తాము లోగడ విభాగాలు అన్యోన్యభాగపట్టా చేసుకొనిన
దానికి పిడ్డనాయకుడు లింగినాయకుని ఉపద్రవం చేసినందున అన్నతమ్ములు ఇద్దరు లింగిహె
చ్చుతగ్గులు వుండినది మిరాశి సమముగా విభాగించుక భాగపట్టా చేసుకొనినమీ
దట లింగినాయకుడుకు క్షేమ మిరాశిన్ని ఇవతల సంపాదించిన గుడికుంటమి
రాశిన్ని అనుభవిస్తూ వుండెను. పిడ్డనాయకుడుకు దేవమిరాశిన్ని, ఇంకా తానుసం
పాదించిన మిరాశిన్ని నవాపురంలో వుండి అనుభవిస్తూ వుండగా పిడ్డనాయకుడు
లిదపార్తి సంయములో లింగి పైచబాళకు కేరి కధము మిరాశి నిమిత్తము ఉభ-
యులు వ్యాజ్యమాడి నల్లలింగినాయకుడు బిజాపురం పాదుషవారి హైందరుల్లాఖా
దలష వారి వద్దకు పోయి ఫిర్యాదుచేసి సరసర్కారు దీనిపేరు నసరల్లాబాదు
మాహిలే దారు హవాలుదారు సిద్దీఇబ్రాయిం వున్ను కారకూనిలపేరిట ఫరమానా తె-
చ్చినది ఏమంటే పోయిన సంవత్సరములో లింగినాయకుడున్ను పిడ్డనాయకుడున్ను
మిరాశి భాగపట్టా చేసుకొనిన మీదట పిడ్డనాయకుడు జబరదస్తీతో తీసుకొనినాడ
ట. అందుకు అభ్యంతరం కాకుండా లింగినాయకునికి నడిపించేది అని పిడ్డనాయని
మీద ఫిర్యాదు భరవానా అరబబిత్తైన అంప-అవే అరబస్థానందు నల వుంచ్చు-

ఇందుకు ఫసలి 1064 సంవత్సరం జిలికేంజు తారీకు 1 రోజున ఢిల్లీ ఆదిలషా బాదుషా వారు వ్రాసి యిచ్చిన ఫరమానా తీసుక వచ్చి గద్దిపెద్దినాయకుని దెపర్తు వంవేకుండా చేసుక కొన్ని దినములు గడిపుంటూ కర్కటిమిరాశి అనుభవిస్తూ వుండి తిరిగి బీజాపురానికి పోయి వున్నందర ఢిల్లీ ఆదిలషా వారి బాదుషా వారి దర్శనం చేసుక వారి అంతఃకరుణా సంపాదించుక తన కొమారుడైన చెడి సోమప్పనాయని పేరిట 1 ఇపుడు సురపురం తుదవడి చేవయిలాసి గిరిస మస్తు సంస్థానాలు జమాకరూ మన్ను. ఇంకా పర కేర బైచబాలిశం దుస మస్తుల సరదేశగతి మిరాశికి ఉమ్మడి గ్రామాలు 7 బంధి వయిలాపరగణ చెన్నపట్నం 011 81। కవడి మొట్ట. మాదుగ్రామాలు మన్నదే సాపురం సంస్తులోది.

ఈ ప్రకారం ఇవు సరిత్తైన అలపు. అనే దానికి సర్టిఫికేటు ఇందుకు ఫసలి 1067 అవుతుంది. ఈ ఫసలిలో మాసం జమాద్దిలాఖరు తారీకు 2 రోజున ఢిల్లీ ఆదిల షహా బాదుషవారు దయచేసి ఇచ్చిరి గనుక ఫరమానా తీసుక వచ్చి. వయిలాంని గిరిసమస్తున్ను, గడిగుంట సరదేశగతి మిరాశి మొదట్నైనది అనుభవిస్తూ వుండెను.

గద్దిపెద్దినాయకుడు శహాపురంలో వుండి సగర సరకారులో పరారతు చేస్తూ వుండగా ఇతని దశాలి శంయానికి రాజ్యం అంతా పాడుఅయెను. ఈ ఫిరియాది బిజాపురం బాదుషవారి పరియుత్తరం పోయిన పిమ్మట బాదుషవారు కోపం చేసి అప్పుడు తన అల్లుడైన 1 పత్తేఖాను 2 ముల్లాఖాను అనువారిని ఇరువై వేల ఫౌజులో గద్దిపెద్దినాయన్ని పట్టితెమ్మని పంపించినంతట వారు తరలి వచ్చి గాలిగి అనే గ్రామం వద్ద దిగిరి. పెద్దినాయని తల్లి మంచి వకీళ్లు వచ్చి సంధి మాట పలుకులు మాట్లాడక పోయి పెద్దినాయనితో చెప్పిరి గనుక అయితే చింత ఏమి అని తాను శహాపురంలో వుండి తనకు దత్తుడైన కొమారుడు పాపినాయని వెంట కొంత ఫౌజున్ను, ఇం[illegible]

నుంచి ఈవెంగళ లింగ నాయకుడున్ను, ఇతని వెంట కామారు ఏ జైతి సోమప్ప నాయకు డున్ను. ఇంత మంది కలిశి వచ్చి నసరదాలు ఖైలు చేసుక వారు వేరు కలిశి బిజాపురా నికి పోయిరి. అక్కడ బాదుషహా వారి ఖైలు అయినందున సామినాయన్ని ఘూరీ వుత్త రభా న్నిత్తె పెంచి యుద్ధం చెయ్యమని చెప్పగా అప్పుడు సామినాయకుడు గజములో యుద్ధము చేసెను. గజము నిలువలేక పారిపోయెను. అప్పుడు పిలుచుక వచ్చిన షత్రెళ్ఖా వారి మీద ఖావు భయములు నిండా తారీపు చేశి అసాధ్యం అయిన వస్తు ఖాలు మీద వేని నిపంపించి పరీక్ష చెయ్యమని చెప్పినందున బాదుషహా అల్లుడైన అబ్దుల్లా ఖానుడు జైబ్బు లగడ అనేక ఖిల్లాలో వుండి బాదుషహా ఆజ్ఞ వినకుండా వుండగా, అతని మీద సామినా యన్ని, జైతి సోమప్ప నాయన్ని ఉభయులను బంపించిరి.

తర్వాత లింగ నాయకుడు బాదుషహా వద్దనే వుండెను. వర్షునాటి కాలం లో బాదుషహా జుమ్మా మశీదుకు నమాజుని మిత్తం వచ్చి వుండగా, నమాజు అయిన పిమ్మట లింగనాయకున్ని పిలిపించి అక్కడ మైదానంలో బాదుషహా సదురుచేసుక కూచోని బాదుషహా తన వద్ద వుండిన శేఖ్ మస్తాన్ అనే బలవంతుడైన సిపాయిని పిలిపించి నీవు లింగ నాయకున్ను యుద్ధం చెయ్యమని ఉభయులను మైదానంలో విడిచిరి. అప్పుడు ఈ లింగ నాయకుడు షేక్ మస్తాన్ ఇద్దరున్ను కత్తులతో పెనగి అనేక విధముల యుద్ధం చెయ్యగా షేక్ మస్తాన్ తలవారు దెబ్బ లింగనాయకుని మీద పడి గాయం అయినందున ఆ గాయం దెబ్బ నుంచి ఈ లింగ నాయకుడు శాలివాహన శకం ౧౫౯౦ అగు నళ నామ సంవత్సరములో దైవగతిని పొందెను. తదనంతరం ఈ రాజు కామారుడు.|| — వెం౧౧|| జైతి సోమప్ప నాయకుడు — ఈ రాజున్ను ఇతని తమ్ముడైన వారి నగరి సామినాయకుడు.. తమ సైన్యాల లో జబ్బలగడ మీద పోయి యుద్ధం చేసి జయాన్ని పొంది బిజాపురా నికి

ఇచ్చిన మీదట ఫత్తేఖాన్ మీద ఖాం ఉభయులను బాదుషహా వద్దికి పిలుచుక పోయి షే
లే చేయించిన మీదట సులతాన్ శికెందర కాదర వాల్లి ఆదల షహా బాదుషహాగారు
ఇజ యత్రులను చూచి నిండా తారీపు చేసి జవాగీరు ఇచ్చినవి.

పరవానా జెతి సోమప్పనాయనికి ఆరబసక్షైన ఆలప. అనేదా నికర్
౧౦౭౮ ఇందుకు షసలీ ౧౦౮౭ మాషోరబ్బు తారీకు౩ రోజున ఇతని తండ్రి గద్దె
లింగినాయకుడు నెషమస్నాయుద్ధంలో కాలం అయినందున లోగడ సరదేశగతి
మిరాశి అనుభవిస్తూ వుండేమేదినరాయ కోట పరగణా గోనవరం దేశలు౩౭
గ్రామాలు సవ్వూజ వాగీరు ఇచ్చి - జాన్ అనేక తాబునిచ్చెను. సామినాయకుడు బి
జ్జలగడ మీద చాలా మెహనతు చేసినందున సగరసరకారు ఉంటూ వత్తు జాగీరు
న్ను బిజాపురం ప్రాంతం సరదేశగతి మిరాశి మొదలైనవి ఇచ్చి బహిరి అనేకతా
బు ఇచ్చెను. జెతి సోమప్పనాయనికి బిజాపురం ప్రాంతం, సామినాయనికి ఇచ్చి
న సరదేశగతి మిరాశిలో వెలకాపది రుసుములు చేసి యించ్చి - - కానాయ
19 కులకు పాలకీలు మల్దా లున్న ఇచ్చి బాదుషహా వాయసలవు ఇచ్చిన మీదట సామినా
యకుడు నవాపురానికి పోయెను. జెతిసోమప్పనాయకుడు గుడిగుంటకు వచ్చి జవాగీ
రు బందోబస్తు చేసుక లోగడ సంపాదించిన వాయిదాబనిసమ్మతు జవాగీరున్ను, పైచ
బాళకేకేరి, ముదగల్లు, తావరగెరి కల్, తాళంభం మున్ను ప్రాంతం సరదేశగతి మొదలైనవి
మిరాశి అనుభవిస్తూ వుండి అరిగి కొన్ని దినములకు బిజాపురానికి శికెందర బాదుష
హా వద్దికి పోయి మనవి చేసుకున్నందున బాదుషహాగారికి అంతఃకరుణా వచ్చి జవాగీ
రు - - . . . . లైన ఆలప. అనేదానికి ౧౦౭౮ ఇందుకు షసలీ ౧౦౮ ఉష పవాలో గమా
షోమోహారం నెలలో తా౨౯ తారీజున ౧ కాకర్లుటు నూరుకు పైక సాస నూరున్ను [illegible]

(పరగణాలోదికు మృతుపాడూరు పైకి బాళాభావి) పైకి జాల నాదకరించు గ్రామాలు
వున్న ఇంకా ౧౮౦౫ సాలు శక్బలం ౩ గురు వెలలోతుం ౧౫౮ రోజున ౧ తాళికోట పరగణాలోదిను
మృతుపాడూరు పైకి బాళాభావి ౩ గాదగానూరు సం మృతులోది కలదేవనపాళ్ల కరెండు
గ్రామాలు వెరసి నాలుగు గ్రామాలు జహాగీరు సంపాదించి మేదినరాయ కోటజమీందా
లోపేదిటు జహగీరు తాకీదున్న కొప్రకారం సంపాదించుకుని కుంటకు వచ్చినమీ
దట కృష్ణాతుంగభద్రా నదులకు మధ్యాప్రస్తుంబం దోబస్తీచేసుకదపా దిక్కున కుదిగుంట
కుకోటకట్టించి అక్కడ రాజధాని చేసుక రాజరికం చేస్తూ వుండగా సిందనూరు తట్టున
గిరి గుప్పవద్దను నవాబుల మీద ఈ బాదుషహ తట్టు నుంచి సర్దార్ అబ్దుల రహిమాను బేగు
లి అనే సరదారుడు ఆప్రాంతం వచ్చినపుడు జైతిపోమప్పనాయకుడు తన ఫౌజు లోకుమ్ము
కు పోయి వుండెను. నవాబుల యుద్ధములో జైతిపోమప్పనాయకుడు చాలా మెహ
నతు చేసి నవాబుల కొట్టెను గనుక జయం వచ్చింది అబ్దుల రహిమాను బేగులి వెంబడిన
బాదుషహ వద్దకి బిజాపురానికి పోయి వుండగా అబ్దుల రహిమాను బేగులి జైతిపోమప్ప
నాయన్ని నిండా తారీఫు చేసినందున ఇతని మొక్క మనవి మనస్సుకు తెచ్చి అప్పుడు బాదు
షహ దయచేసినది. సమాన సన్నైన అలిష. అనే దానికి ౧౦౦౦౫ ఇందుకు ఫస. ౧౧౦౮
అవుతుంది. శాఖ షసలి మాసం షాబాను తారీకు ౧౮ రోజున. ౧౫ పరగణాకపుతాళు..
౨౦.. పరగణాము శక్తి. ~~ఈ~~ ఈ ప్రకారం అయిదు పరగణాల పరదేశగతి మిరాశి. ఇనాము
ఇందుకు ఉడుమ్మ గ్రామాలు.. ౧౫ సిందనూరు పరగణాలో మెలద
గుండా అనే గ్రామం ౨౫ తావెరసి రి పరగణాలో తుర వికోళ్ళ గ్రామం ౩౫ బన్నూరు పరగ
~~ణా~~ ణాలో బాగల వాడు గ్రామం ౪౫ కవుతాళం పరగణాలో లూరకాది
ని గ్రామం ౫౫ వసక పరగణాలో సాతాబాళ గ్రామం కో అయిదు గ్రామాలు ఉన్నవి॥

12 ఇది గాక జమీందార్ల సమానం వర్తన సూచికగా పదివర పాలుపొందున్నట్లు తాకాంత ఇనాము భూమున్ను మొదలైన విశిష్టబహుమానములు ఇచ్చెను గనుక జెట్టి సోమప్ప నాయకుడు ఇవి అన్నీ సంపాదించుక గుడికుంటకు వచ్చి రాజరికం చేస్తూ కృష్ణా నదికి ఉత్తరం నగరరాజ్యం లో ౧ సెలది శ్రీ. ౨. కె - భావి. ౩. మళ్లి. ఈ మూడు సమ్మతులు పరదేశగతి మిరాశీ సంపాదించి సుఖంగా అనుభవించుక గుడికుంట రాజ్యం పరిపాలన చేస్తూ వుండిగా ఇవి మూడు సమ్మతులు సరదేశ గతి మిరాశీ యేలాగున సంపాదించినది తెలియవేదు. తాగినగరి జెట్టి పిట్టి నాయకుడు స్వర్గస్థుడైన పిమ్మట అతని కొమారుడు సామినాయకుడు వాగినగరి నవాపురం రాజధానులయందు రాజరికం చేసుక నగరరాజ్యం యావత్తు తాకావేసుక సర్వజన హాగరు సుఖ రూపంగా అనుభవిస్తూ వుండెను —

అన్న అయిన జెట్టి సోమప్పనాయకున్ని సామినాయకుడు వా- నగరికి బిలుపించగా జెట్టి సోమప్పనాయకుడు గుడికుంట నుంచి తల్లెవా- గరికి పోయెను. అక్కడ సామినాయకుని తో కలసి అక్కడది గవుండగా ఆస్థలం యందు పూరభావి వుండగా గ్రామం లో వారు ఉదక నిమిత్తం అక్కడికి వస్తూ వుండిరి అక్కడి కాపురస్థులు మరపోటి అప్పజీరావు జాదవ గారి కొమార్తె గౌరమ్మ అనే చిన్నది వాల్ల నిమిత్తం భావికి వచ్చి వుండగా ఆ చిన్నది చక్కనిదని జెట్టి సోమప్పనాయకుడు చూచి బలవంతంగా గౌరమ్మను తెప్పించి స్వీకారం చేసి తన వద్ద వుంచుకొని నమీదట ఈ వర్తమానం ... కులస్థులైన వాల్లో -- మరపోటి అప్పజీరావు జాదవ వినిత మకులస్థులను కొంత వంది నిజమచేసుక జెట్టి సోమప్పనాయని మీద బలం చేసి కూర్చుని నమీదట సామినాయకుడు అన్నగతి స్వాకుడు అని తమ్ముకు చేసి అప్పజీరావు జాదవ గారికి సంతుష్టి పెట్టిరి .... ఇప్పస్తాను ఇనాము మొదలైన విస్తి

స్తాము అని చెప్పిన మీదట. అప్పాజీరావు జాధవ అయితే చింత యేమి మా చిన్నదా-
నికడుపున సంతానం అయితే రాజ్యానికి అధికారం చేసి పట్టాభిషేకమున్ని చేయవ-
లెను. ఆ ప్రకారం అయితే వేదుస్తామనే పట్టు అయితే మే ముద్రాంకాలు ఇత్తుము
అని వారు ఒంటలో కూర్చోని. పామినాయకుడున్ను, జెడిసోమప్పనాయకుడున్ను ఉభ-
యులు కరారునామా వ్రాసి యిచ్చినది యేమంటే.

౩ శౌరమ్మయందు సంతానం అయితే గుడిగుంట సంస్థానానికి పట్టా-
భిషేకున్ని చేస్తామని జెడిసోమప్పనాయకుడు వ్రాసియిచ్చెను. పామినాయకుడు
నాకు సంతానం అయితే లేదు శౌరమ్మయందు సంతానం అయితే పాలకున్ని చేసుక
పట్టాభిషేకంచేస్తామని. ఉభయత్రులు ఈప్రకారం వ్రాసి యిచ్చిన మీదట అప్పా-
జీరావు జాధవ సమ్మతించి పోయిన పిమ్మట జెడిసోమప్పనాయకుడు తమ్మునితో
కలువ తీసుక శౌరమ్మను బిలుచుక గుడిగుంటకు వచ్చి సుఖంగా రాజ్యం పాలిస్తూవుం-
డగా కొన్నిదినములకు శౌరమ్మయందున సంతానం కలిగినది.

౧. తిరిగినాయకుడున్ను ౨॥ ఎంతినాయక పీతాంబర బహారి నాగినగరి
పామినాయకునికి దత్తుడు పేరు ఇద్దరు కలిగిన మీదట జెడిసోమప్పనాయకుడు బీజా-
పురానికి బారశహవద్దికి పోయి వుండగా బారశహ వద్దవుండే కారుకూన నాతో
జలదేవ అనే వారు పయిబూరులోనిండా తారఫుజేశి జెడిసోమప్పనాయకుడు సన్నిధా-
నమందున స్వామిలో వుండే మొన్నదు బాలాపరాక్రమం కలిగినవాడు అని మనవిచే-
శినంతట ఇతనియొక్క మనవి సులతాన్ శికెందరకాదరి అల్లీఆదలషహా బాదుషాయను
వప్పుకొని తెచ్చి [illegible] (పక్ష పమాదన అలప అనేదానికి ౧౦౦౦ ఇందుకు ౧౦౦౦గప
పలివూ పెంచజ్జిలవంటి ౧౧౧౧ గాజులు ౧౦ కరడక్కల్లు సంమతులు ౧౦ వెయిన్నే వాళ్లు.

యరగోలెంక్షి మదగల్లుతాలూకుపైకి ౩ భూపురం ౩ సంవత్సరము కాకర్లపూరులలోని॥
౪ కొండగూడెం ౪. తాళ్ళకోటపరగణాలోని ౧॥ సంకనపోళ్ళ ౬. పాముకపోళ్ళ బాగల
వాదసముతులోని ౨. కరిచెంటనపోళ్ళ, ఈప్రకారం వెయుగ్రామాలుజవాగీరుఇచ్చినం
దున బాదుషావారిలోనల వృత్తిసుక గుడిగుంటకువచ్చిన మీదట గుడిగుంటగుట్ట మీదతా
ను వుండేటందుకు చకాని మహాలుకట్టించి గుట్టకింద అన్నఛత్రంపెట్టించి కాశీరామేశ్వరం
పరియంతరం ప్రసిద్ధమైన మీదట అన్నదానం జైతివోవుప్పు అనే అభిధానం కల్గెను.

తదనంతరం తుంగభద్రానదీతీరం విరూపాక్షానికి పోయి మూడునెలల
పర్యంతం ప్రార్థన చేసి సన్నిధియందు అన్నిసేవలు నాచేతకావేను అని తుంగభద్రానది
వద్ద తపస్సుచేసెను గనుక శ్రీ విరూపాక్షేశ్వరుడు స్వప్నంయందు ఈ మఠం గ్రామాలపాలైనై
ప్రత్యక్షం అయ్యి స్వప్నయందుని చిత్తం కూచున్నావు అని విచారించినంతట జైతివోవుప్ప
నాయకుడు వందనం చేసి స్వామి తమ సన్నిధిలో నాకు ఒక్కసేవ తమకు కావలసినది-
అని వినతి చేసిన మీదట స్వామి ఆజ్ఞాపించినది। కలియుగంయందు అన్నిసేవలున్న
వి అయితే ఇంకా భక్తులు నానా మందికలరు. నాకు ఏకావలసినది అయితే చింతవేము-
తొమ్మిది దినములకు ఒకసారి శుక్రవారం సేవచేసేది అని ఆజ్ఞాపించిన మీదట అ
14- కరడిసన్నిధి దేవళంయందు మంటపం కట్టించి స్వామి కూర్చునేటందుకు పటిచేయిం
చి శుక్రవారం ఉత్సవములో మంటపానికి వచ్చి ఆసనం మీద కూర్చొని నైవేద్యంక
పూర్ర హారతి తీసుకునేటట్టు కల్పించి ఇంకా నిత్యాభిషేకమున్ను నిరంతరం సంబాదప-
మున్ను సంవత్సరానికి ఒకసారి శ్రావణమాసంలో వెలదినములు రుద్రాభిషేకమున్ను
ఈప్రకారం నిష్కరుషచేసుక వదిలించి గుడిగుంటకు వచ్చెను. ప్రతిసంవత్సరం గుడిగుం
టనుంచి అయిదు వేల్పు శ్రీశంకరభారతులవద్దికి పంపిస్తే వారు ఇతడుని షుగరుషచేసిన

ఉత్సవం మొదలైనవి చేయిస్తావుంది. ఈప్రకారం విశేష సంభక్తి కైంకర్యం శ్రీ విరూపాక్షేశ్వరుని స
న్నిధియందు కలుగజేసుక - . . . . ఉండెను. బసవారి సామినాయకుడు హానగిరి నవా
పురంలో వుండి తనకు సంతానం లేనందున బసవారి నాయకుడు అంతమందిని జంభించి ఇలా
చరచేసి నాకు పుత్ర సంతానం లేక పోయెను. గుడికుంటకు పోయి సజ్జాన్ జైదిసోమప్పనాయ
నికావూరుడు గౌరవంబు యందు పుట్టిన పిడ్డినాయన్ని తీసుక రావలెను అనే అపేక్ష వున్నది. మీకు
అంతా సమ్మతి అయితే పిలుచుక వస్తాను అని అనంతలు అంతమంది సమ్మతించి అగత్యంగా
ప్రయోజన నంచెయ్యవలెను అని చెప్పిన మీదట సర్వ మంది లో బసవారి సహా గుడికుంట
కు వచ్చిరి. . . . అయిన జైదిసోమప్ప నాయనికి బాలా చెప్పక పిడ్డినాయన్ని దత్తన్ని తీసుక
కకిర వచ్చి స మారంభం లో తమ స్వస్థలానికి పోయిన పిమ్మట కొన్ని దినములకు బసవా
సామినాయనికి - . . ప్పనాయకుడు అనే పుత్రుడు కల్గెను.

ఇద్దరుకూ మూర్ఖులకు మమత వొకప్రకారం భేదం లేకుండా చేస్తూ వుండె
ను. ఇంతలోనూ ఔరంగజేబు అలంగీరు బాదుషహాగారి సవారి అం- . . . వృత్తాంతం
వచ్చినపుడు సజ్జాన్ నాయకుడు బసవారి నాయకవారి తట్టునుంచి వకీళ్లు 1 జేపాజి కృష్ణా
జి గిరి మాజీపండత వారు బారుషహా గజం మీద కూర్చొని వచ్చినపుడు కవాసిలా వేసుక
కూర్చొనే మహామ్మదు సాలారఖా హాని మారి పత్తుం వజీరాబు స్తాలు చేసినందున మహా
మ్మదు సాలారఖా హాని తట్టునుంచి వాయికుం అయినది. 1685 షసలీ లో ఉభయ నాయ
కులు మీఠో జాలలో వాయిజారుకు వచ్చిరుజు వుల అయ్యినది . . . నికారో. నా మీదయచేసిరి
గనుక ఉభయత్ర వకీళ్లుక వులుహా కూడా తీసుక వచ్చిన మీదట సజ్జాన్ నాయకుడున్ను
బసవారి నాయకుడున్ను గుడికుంటయందు సజ్జాన్ జైదిసోమప్ప తనకావూరుడైన లింగనా
యన్ని వుంచెను. బసవారి సామి నాయకుడు సవాపురం హానగరి లో అం . . . నాగతిచా

15 ప్ప నాయన్ని ఇంకా కొందరు బారు జనాన్ని వుంచి తమ ఫౌజులున్న బంగారు నాయకుడు తనకుద
త్తమైన కొందరు మనుషులను పిలిపించుకొని అందులో కూడ తల్లి వారు బహుశా బాదుషా వద్దనుండు
అయిరి. బాదుషా హాజరు మొకామున వుండినది తెలియలేదు.

అక్కడ ఔరంగజేబు బాదుషా గారు ఫర్మానా బంగారు నాయకులకు
కొత్తగా వ్రాసి పంపి వారు బాదుషా సన్నిధానమున వుండియుండుకు మొదట్లో నిలిచి సభాపు
రం బాదుషా హా ఇచ్చిన జవాబులు మొదలైన వియదేశ ప్రకారం ఇచ్చి బంగారు యాచమనాయ
నికి సరిదేశగతి మిరాశి ఢిల్లీ దర . . . పర్యంతం ఇచ్చినాడు. ఈ జాగీర్ బంగారు నాయకు
డు కాపాడుతు వుంచేయుండుకు వారికి అయినగనుక ఔరంగజేబు బాదషాహా ఆజ్ఞప్ర
కారం నాగబతూనున్నప్పటి తర్వాత చెన్నమప్పనాయనికి అక్కడనుండి స్పష్టమైన తెలిసిన-
దున బాదుషా హాతోనే వుండి తీసుకొని గుడిగుంటకు వచ్చెను. బంగారు యాచమనాయకుడు [illegible]
జూరులో నిలిచెను. ఈ జాగీర్ చెన్నమప్పనాయనికి సౌరమ్మయందు సంతానం కలిగినది.-

౧ లింగినాయకుడు మన్నుం పిడ్డినాయక పీతాంబర బంగారు నాగినాయక బ
ంగారు యాచమనాయనికి పాలకొత్తపెద్ద చెన్నమప్పనాయక ౪ వారుద్దు చెన్నమప్పనాయక ౫ భూప
తినాయక ౬ కరి చెన్నమప్పనాయక, ౭ కరి యాచమప్పనాయక. ఈ ప్రకారం సుత సప్తకం గా
తాబసమ్మ అనేకుమార్తె మన్నుకలిగెను. ఈ ప్రకారం సుత సప్తకం కలిగి వుండగా తన
వృద్ధకాలం మూడవదైన లింగినాయనికి పట్టాభిషేకం అనేకప్రమతెచ్చి వివాహంచేసెను. బసమ్మ
అనేకప్రమ అరవాయి కొడుక్కి ఇచ్చి వివాహంచేసి గుడిగుంట రాజధానియందు సంతోష
ములో వుండి అన్నదానం వస్త్రదానం మొదలైన ధర్మసంపాదనం చేసి శ్రీవిరూపాక్షేశ్వరు
ని సన్నిధియందు విశేషమైన సేవచేసి సర్వసామ్రాజ్యం లోకాలి వాహనకం గర్వించి
నళనామసంవత్సరం లగాయితు ౧౧ సంవత్సరములు గుడిగుంట సంస్థానం యందు రాజరికం

చేసి శాలివాహనశకం ౧౬౧౦ విభవనామ సంవత్సరములో కైలాసవాసుడాయను.—

తదనంతరం ఇతని జ్యేష్ఠ కొమారుడు నె.౧౬ లింగనాయకుడు॥ ఈ రాజును పట్టాభిషేకున్ని చేసిరి. ఇతడు వా తమ్ములు తన మర్యాదలు అనుభవించుచు సుఖంగా వుండి బవారి సామినాయకవారి నగరివారు అలంగిరుబాదుషహా వద్ద వుండగా ఔరంగజేబు బాదుషహా ఇచ్చిన సరదేశగతి మిరాశి నిమిత్తం బవారి నాయకుడు వచ్చిన నజరానా రూపాయల నిమిత్తం తన కొమారుడైన పిడ్డానాయున్ని వారి
16 లో ఇచ్చెను. సామినాయకుని మనస్సున ఖాసా కొమారుడైన చాకలప్పనాయనికి సంస్థానం కట్టవలెను అని వాంఛ వుండెను. దైవకృత్యానికిడు సాయుం వేక పోయను గనుక అనాయాసం వెయాం విం వములో దైవగతిని హొందెను. ఇదిగుంటలో లింగనాయకుడు రాజరికం చేస్తూ వుండగా సావళిగి శివలింగప్ప అనే జంగం లోగడ వచ్చి ఈ రాజుకు ఉపదేశం చేసి శివపూజ చేసేటందుకు పచ్చది లింగం ఇచ్చి వుండెను. ఈ సజాక్ నాయకుడు నిత్యం శివపూజ చేసుక కకేరి మంచితమకుల స్వామి అయిన శ్రీ సోమేశ్వరుని తీర్థం ప్రసాదం ప్రతి దినం తెప్పించి తీసుకొని తదనంతరం భోజనం చేస్తూ వుండెను.

ఈ ప్రకారం పరమ నిష్ఠతో శివపూజా ధురంధరుడై రాజ్యం పరిపాలన చేస్తూ వుండగా గుంతకూళ్లం వారి యరగోలి గ్రామానికి... వారికి హద్దుమేర నిమిత్తం వ్యాజ్యం.... గుంతకూళ్లం వారు కకేరి సోమేశ్వరుని మీద లింగనాయకుడు నిష్ఠ నిండా మన్నది. సోమేశ్వరుణ్ని తీసి పారవేస్తే ఈ రాజు లింగనాయకుడు తీర్థప్రసాదం నిమిత్తం గతిస్తాడు అని దురాలోచన చేసి ఇరువై మంది నిదాంగలను పంపించి కకేరిలో వుండేకుల స్వామి సోమేశ్వరలింగాన్ని తీసుక వచ్చి కృష్ణానదిలో కరోణా మడుగు అనే స్థలంలో పారవేసిరి. ఈ వర్తమానం సజాక్ లింగనాయునికి వచ్చెను.

ఈ రాజు దినకృత్యం శివపూజ చేసుకొని సోమేశ్వరుని తీర్థం ప్రసాదం వచ్చిన
పరియంతరం భోజనం చేసేదిలేదు. అని ఉపవాసం కూచుండెను. సమీపమందువుండిన
జనమున్ను పురజనమున్ను నానావిధములచె చెప్పిన వినక మూడుదినములు ఉపవాసం
చేసెను. నాలుగోదినం సాయంకాలానికి స్వల్పం నిద్రతగిలి పండుకొనగా స్వప్నంయం
దు తమకులస్వామి అయిన సోమేశ్వరుడు వచ్చి యేమిరా నీ శత్రువులు నన్ను తీసుకపోయి
కృష్ణానది మడుగులో వేసినారు. నీవు వు ... యీన శివపూజ చేసుక ......
చిక్కుంటావు. అని స్వప్నం అయినందున రాజు తక్షణం జాగ్రస్థుడై గుఱ్ఱం. మంపనగా
రానిసాని లోహకాష్ఠేజు తీసుక పోయి అక్కడదిని ఉష్ణ.. కృష్ణకుపోయి తన భోజు
అంతాగుంత గూళం వారి మొభాన వుంచి తాను కోలాన మడుగులో దిగి స్వామిని
స్వప్నములో చెప్పినది యధార్థం అయితే నా మనోభీష్టం ... స్వేది అని ఉదకంలో హ
స్తం పెట్టినంతటు స్వామి భక్తాభిమానియధార్థంచె వ్వారిలచి సోమేశ్వర లింగం రాజు చేతి
కి వచ్చెను. తక్షణం వెలుపటికి తెచ్చి పాలకిలో వుంచుకొని కేకెరికి పోయి అక్కడ లింగ
17 స్థాపన చేసి బ్రాహ్మణ సంతర్పణ మొదలైనవి చేసి అప్పుడు సోమేశ్వరుని తీర్థం ప్రసాదం
తీసుకొని భోజనం చేసేసమయములో బహుమంది బ్రాహ్మలు మొదలైనవారు మనవిచే
సుకొనినది ఏమంటే. ఇంతమీదట ఇటువంటి ప్రతిజ్ఞలు చెయ్యరాదు గుడి గుంటగుట్టమీ
ద దేవళం కట్టించి సోమేశ్వరుని ప్రతిష్ఠ లింగం చేయించి వుంచమని అంతమంది మనవిచేసు
కొనినమీదట అదేప్రకారం రాజు సమ్మతించి గుడిగుంటకు వచ్చి గుట్టమీద దేవళం నిర్మాణం
చేసి కులస్వామికి ప్రతి సోమేశ్వర లింగం స్థాపన చేసి నిత్యం అక్కడ నుంచి తీర్థం ప్రసాదం
తెప్పించుకొని తీసుకొని భోజనం చేసి సుఖంగా రాజరికం చేస్తూ వుండగా పిమ్మట వాళ్ల
గా శియందు వక అతులర జంగం భా గిరక్ష తీరంయందు అనుష్ఠానం చేస్తూ వుండగా

కాశీ విశ్వనాథుడు ఆ జంగం స్వప్నంయందు వచ్చి చెప్పెగదా. నీవు రేపు భాగీరథీ తీరం స్నా
నం చేసే వేళ వక స్పటిక లింగం చిక్కుతున్నది. అది తీసుకొని దక్షిణ దేశానికి పోవలెను.
కృష్ణాతీరములో దక్షిణ భాగమందు అరణ్యములో గుడిగుంట అనే స్థలం ఉన్నది. అక్క
డ లింగనాయకుడు అనే ప్రభువు రాజరికం చేస్తూ వున్నాడు. అక్కడికి పోయి ఆ లింగమ్ము ప్ర
తిష్ఠించి నిత్యాశివపూజ చేసుకొని సుఖియై వుండేది అని చెప్పేది అనే స్వప్నం అయినందున జా
గ్రతుడై మనస్సున అనుకొనెను గదా మహాఋషులు భాగీరథీ తీరం స్నానం చేసుకొని
స్థలాన పండెండు సంవత్సరములు తపస్సు చేసినా ఈశ్వరుడు ప్రత్యక్షం అవ్వేది లేదు.
నా పుణ్యం అగాధం అని స్నానానికి మణికర్ణికా ఘట్టానికి పోయి స్నానం చేసే సమయ
ములో లింగం ప్రత్యక్షం ఆయెను. అప్పుడు జంగం నిండా సంతోషభరితుడై స్పటికలిం
గం తీసుకొని దక్షిణదేశానికి నాలుగు నెలలకు కృష్ణాతీరానికి వచ్చినది
దాటి వీరగోట్ల అనే గ్రామం సమీపమునకు వచ్చి గుడిగుంట స్థలం యక్కడ వున్నదని
చింతచేస్తూ కూర్చోనెను. అక్కడికి రాజ గురువు అయిన శివలింగప్ప గారు పోయి
అయ్యా నీవు యక్కడి నుంచి వస్తివి. మహాపురుషుడ వుగాక నిపిస్తావు. ఇక్కడ వచ్చి
కూర్చొనేందుకు కారణం యేమి అని అడిగినంతట ఆ జంగం సవిస్తారంగా తనమనవి చెప్పిన
విన్నదట శివలింగప్ప గారు విని గుడిగుంట సమీపమందు వున్నది ధైర్యం విడువరాదు రెండు
కోసుల వున్నది. నీవు పోయి గ్రామం పశ్చిమ భాగంలో వుండేది నేను వెనక నుంచి వస్తాను.
అని పంపించినంతట అతడు శివలింగప్ప చెప్పిన ప్రకారం గుడిగుంటకు వచ్చి గ్రామం
పశ్చిమ భాగంలో వుండెను. మూడు ఝాములు పర్యంతరం కూర్చున్నప్పటికి గ్రామంలో
వారు యవ్వరైనా వచ్చి విచారించలేదు. మూడో ఝాము వరకు శివలింగప్ప గారు.
శివపూజ చేసుక గుడిగుంటకు వచ్చి రాజమందిరానకు వచ్చేవరకు [illegible]

14 నాయకుడున్ను భార్య అయిన పద్మావతి తోన్ని శయనించి వుండగా లోగాపోయి కాలి పాదుకలో కొట్టివేసెను. అపుడు రాజాజ్ఞలో వేచిచేతులుజోడించుకొని ఆజ్ఞచెయ్య వలసినది అని నిలిచినంతలు శివలింగప్పగారు అనిరి. వారే వినరా కాశీనుంచి విశ్వేశ్వరుడు ప్రత్యక్షం అయ్యె వచ్చినాడు. నీయొక్క పుణ్యం నిండా వున్నది.

ఈ ప్రద్యుమ్న స్త్రోత్రకాలం లింగం తీసుక వచ్చి వక మహాపురుషుడై నజంగము కు చూపున్నారు. జాగ్రత్తగా వేచుసు కలుంటవైదేవ - పోనాదు వెయిదల్లైన వారి లోవెలుటకిపోయి అతని దర్శనాలు చేసుకొని ఆ కాశీసాధున్ని తీసుకొని రావలసిది అని చెప్పిన మీదట రాజు శివలింగప్పగారికి నమనిచేసు కొనేగదా. లోగడ తమరు ఇచ్చిన లింగం పుంటగా తిరిగి లింగం లింగం తీసుకరమ్మని ఆజ్ఞాపిస్తే నేను ఏమి చేసేను అనిన మీదట. శివలింగప్పగారు అనిరి గదా పరంపరం మహాత్మ్యం చూచిచెయ్య వలసినది అందుకునేను చెపుతాను ఏమంటే. లోగడ నేను ఇచ్చిన లింగం నీయొక్క పట్టపుభార్య అయిన పద్మావతికి ఇచ్చేది నేను ఆమె యందు ఉత్పన్నమవుతాను అని ఆశీర్వచనం చేసిన మీదట రాజు అహంకారుడై అరజన పురజనం లో కూడా వెలపటికి పోయి కాశీనుంచి వచ్చిన జంగం యొక్క దర్శనం చేసుకొని కాశీసాధున్ని తీసుక పట్టణం యందు పరమోత్సవం లో తెచ్చి తనమందిరములో వుంచుక కాశీనుంచి వచ్చిన లింగం గనుక కాశీసాధుడనే అభిధానం లో విశేషమైన భక్తి పూజలో బ్రాహ్మణాగా పోషకర్త అయి తంత్ర వేదవేద అన్నసత్రం నడిపించి విభూతి సాంబ్రాజుడై రాజరికం చేస్తూ వుండగా వానికి బహిరి సామినాయకుడు పద్మావతి నాయన్ని దత్తున్నిచేసుక పోయిన పిమ్మట ఖాసా భార్యకు చూక్కప్పనాయకుడు అనే కొమారుడు కల్గెను. ఇద్దరియందు సమత యొక్క భావం గా చేస్తూ వుండెను.-

ఇంత లోగా సామినాయక బహిరి అలంగిరు బాదషహావద్దికి మొహో

మువోయిన్దైవసతిని పొందెను. అక్కడ దనజనాబా రూపాయలు బాలాపతి వందున తన
పు....న పెద్దతా మారుడు పిడ్డినాయన్ని వోటిలో ఇచ్చివుండగా కొన్ని దినములు ఖైదులో
పడి శ్రమపడెను. బవారి సామి నాయని మనస్సున ఖాసాతా మారుడైన బూక్కప్పనాయ
నికి వానగిరి సంస్థానం ఇయ్యవలెను అని వాసన వుండెను. మనుష్యులయత్నంలేక అసా
ధ్యాపంలో ఖైదులో నుంచి విమోచనం అయి పిడ్డినాయకుడు వానగిరి స్థలానికి వ
చ్చెను. పిమ్మట వానగిరి సంస్థానం పిడ్డినాయనికి పట్టాభిషేకం ఆయెను.
స్వల్ప కొన్ని దినములు బూక్కప్పనాయకుడు వుండెను. తర్వాత అతడు నివ
ర్తించెను. పర్వసామ్రాజ్యం పిడ్డినాయకుడు వానగిరి యందు వుంటిచెయ్యసాగెను. బిజా
పురం షికెందర బాదషహా ఆదిచేసుకొని హైదరాబాదు పర్యంతరం రాజ్యం కొట్టుకట్టెను స్వరా
జ్యములున్నింటా కొంత సంపాదించెను. వారందరూరావు, షోపర్ద పొందెన్నాజీ జాధవ-
19 రావు నెగ్గి ఖోజులలో సంచరించి వుంచుకన్నంతా కొంత ఖోజూన్ని వుంచుక సర్కారు
రాజ్యం నిపాతంచెయ్యసాగెను. కలుబురిగి రాజ్యం కొట్టి నిపాతంచేసినందున అక్కడిది
న ముబ్బునర హోవిశలనే వారు ఔరంగజేబు బాదుషా వారికి ఔరంగాబాదు అవతలవుం
డగా అక్కడికి పోయి తన సాగానేలకు కొట్టిబవారి పిడ్డినాయకుని విరోధంబాలా పిర్యాదు
చేసినందున ఆలంగీరు బాదుషా వారి స్వారి సగరు సరకారుకు వచ్చి వానగిరికి ముట్ట
డివేశెను. వానగిరి యందు పిడ్డినాయకుని వద్ద పదివేల తురగబలమున్ను, గొప్ప
రసాలున్ను ఇరవైవేల సాయుధులుంలో వుండి మూడునెలల పర్యంతరం మహాపోరు మహ
లో యుద్ధం చేసి కడకు వానగిరి యందు పితూరి అయినందున తన సముదాయం
పేరుగల్గిన సరదార్లను తీసుక అక్కడి నుంచి పిడ్డినాయకుడు గుత్తియుంటకు వచ్చి.
తనకు జ్యేష్ఠుడైన మజ్జీలింగి నాయకుడు గుత్తి యుంట సంస్థానం చేస్తూ వుండగా (పాప)

కాళ్లకు మొక్కు అనేగదా. ఇంక మనము ఇక్కడ వుండరాదు. అంతమంది నిబాదుషహో పట్టుకపోతారు అని వనమీరదట లింగనాయకుడు అనేగదా ఇక్కడను స్వయుద్ధం చేసే సాహిత్యం వున్నది. వకవేల ప్రయత్నం చూతాము అని నందన పిడ్డినాయకుడు వినక అతి నయముతో సర్వం విడిచి తన అన్న లింగినాయకుని సముదాయ సహితంతో సుకాని గుడిగుంటకు సమీపంగా వరదరాజుల తొండకి ఛత్రం అనే స్థళానికి పోయిరి. వెనక వస్తు అంటి నిబ్బాదుష ముసులకు గారి ఫౌజు వచ్చి వుండెను. వారికి చిక్కకుండా వెళ్లి ఒక నకగిరి పోయిరి. అక్కడ పెద్ద వుడచనాయకుడు వుండెను. వీరిని బాలా ఆదరణచేసి తన రాజ్యములో యెమ్మెగుండం యందు స్థళం యందు వుంచుకొనెను.

అక్కడ తమ భార్యలతో కూడ కొన్ని దినములు వుండి అక్కడ కుటుంబములో తనవారిని వుంచి అక్కడనుంచి కాళ్లాపురం చేగలి అనే స్థళానికి పోయిరి. అక్కడి ధారసానిరాణి నిండా ఆదరణచేసినందున అక్కడ కొన్ని దినములు వాసంచేసి అక్కడనుంచి రాణిబెన్నూరు అనే స్థళానికి పోయిరి. అక్కడ కొన్ని దినములు వాసంచేసి అక్కడనుంచి రామేశ్వరం మొదలైన తీర్థయాత్రలు చేసి అక్కడి నుంచి తిరుపతికి వచ్చి శ్రీవెంకటేశ్వరుల దర్శనంచేసుకొని పిడ్డినాయకుడు వేడుకొనినది. మాకు తిరిగి రాజ్యప్రాప్తి అయితే నీ సన్నిధియందున అన్నిసేవలు చేస్తాను అని వేడుకొని ఈప్రకారం బమెడు సంవత్సరములు నిండిస్తూ సి హొందిన మీరదటు ఇంతలోకి వానినగిరి నుంచి వర్తమానం వచ్చెగదా, అలంగీరు బాదుషహో స్వర్గస్థుడాయెను. ఫౌజులంతా వత్తుచిల్లాడి పోయెను అని వర్తమానం విని అక్కడి నుంచి వచ్చి వానినగిరి రాణి వారి స్వాగతంచేసుక వారి వశమయ్యందు ఔరంగజేబు బాదుషహో మహా జేదలకళ్లంబి వుండగా ఒ దివదు గాంట్రిశ్రీశాలక్ష్మణ వెదవళం కట్టించెను. అక్కడ నిరంతరం వేలు మార్గం చేసుకుంటూ వుండెను. నజ్జార్ లింగి నాయకుడు

౨౦ డు గుడిమంటకు వచ్చి సంస్థానం చేస్తా సుఖంగా వుండెను. ఇతనికి సంతానం అయినది. ౧॥ సోమశేఖర్. ౨॥ జైతిసోమప్ప ౩॥ శివలింగప్ప॥ ఈ ప్రకారంగా వారలు వుండి ఈ రాజు పెద్ది దినములు సంస్థానం చేసి దేశం సంపాదించి శివపూజాధురంధరుడై గురువుండుయొక్క చింతలో వుండి కొంత ధర్మం చేసి గుడిమంట సంస్థానం శాలివాహనశకం ౧౬౨౧ శుక్లనామ సంవత్సరం లగాయతు ౯౯ సంవత్సరములు రాజరికం చేసి శాలివాహనశకము ౧౭౨౦ సర్వజిత్తు నామ సంవత్సరములో కైలాసవాసుడాయెను.

నెం ౧౨ సోమశేఖర్ నాయకుడు॥ - ఈ రాజు పట్టాభిషిక్తుడై కుశలంగా ఈ గుడిమంట సంస్థానం రాజరికం చేస్తా వుండెను. హనిన గిరిబలం పెద్దినాయకుడు పుట్టుకల్లు గడా అనే కొండలో హనిన గిరిశికి పూర్వం మూడు కోసులు వుండగా. అక్కడ ... నెప్ప వున్నది అని నింపుచేసి సురపురం అని పేరు పెట్టి అక్కడ రాజధాని చేసుక రాజరికం చేస్తా వుండగా అతనికి సంతానం అయినది. ౧॥ సామినాయకుడు ౨॥ కృష్ణప్ప నాయక ౩॥ రమణప్పనాయక ౪॥ వాసుదేవనాయక ౫॥ జైతిసోమప్పనాయక ౬॥ హనుమప్పనాయక ౭॥ వెంకటగోపాలప్ప॥ ఈ ప్రకారం సుత సప్తకం ౯ ఇంకా ౧॥ సుభద్రమ్మ ౨॥ గౌరమ్మ ౩॥ లోకమ్మ ౪॥ మంగమ్మ ౫॥ అన్నమ్మ॥ ఈ పంచకన్యలు ఈ సంతానంలో పెద్దినాయకుడు చాలాదినములు సంస్థానం రాజరికం చేసి లౌకికం సంపాదించి తదనంతరం దైవగతిని పొందెను॥ - పట్టాభిషేకం సామినాయక బహాదరీకి అయెను. వాదువ అన్నతమ్ములు స్నేహంగా ఇద్దరు సంభ్రమించుక వుండి. ఇవతల సోమశేఖర్ నాయకుడు దక్షిణదేశంలోకి మొదటైన దక్షిణాపథంలో రాజశేఖర వుంచి రాయచూరు తాలూకా కరతాళం పరగణా యిరా వత్తు తాకా వేసుక రాజ్యం గుడిమంట సంస్థానం పేరు కలుపుక రాజరికం చేస్తా కనకగిరివారి తట్టు మంచిగా దండప్ప అనే వాడు...

బళగామూరిలో వుండి రాజ్యం చేయుచుతా వుండగా అతని మీదపోయి యుద్ధం చేసి వాణ్ని సంహారం చేసెను. ఈ రాజు నిండా పరాక్రమములో రాజ్యం సుఖంగాను భవంచేసుక. . . మూన్ని సంపాదించెను॥

ఈరాజుకు భార్యలు బంగారమ్మ॥ దేవదుర్గం వారి చిన్నది॥౧॥ రాయమ్మ దేవదుర్గం వారి చిన్నది॥౨॥ పిఠ్ఠా నాగతి కప్పుట పాళ్ళకర॥ ఈప్రకారంగా వీరికి సంతానం కలిగినది. ౧॥ లింగనాయకుడు॥ సోమలింగనాయకుడు॥ ౨॥ సోమశంకర నాయకు॥ ఈ ముగ్గురు కొమాళ్లు ఇంకా ౧. పిడ్డమ్మ॥౨॥ గౌరమ్మ॥౩॥ బంగారమ్మ. ముగ్గురు కన్యలున్ను వుండి ఈరాజు మనస్సుయందు ఇతని రెండో కొమారుడు సోమలింగనాయనికి సంస్థానం కట్టవలెనని అపేక్ష వుండెను. పెద్దకుమారుడు లింగనాయకుడు తంత్రియందు నిష్ఠచరకగా నడవనందున రెండో కొమారుడైన సోమలింగనాయకుని మీద మమత వుండెను. ఈరాజు పరాక్రమాతిశయముతో కవుతాళం రాజ్యం కట్టుక కాశీనాథుని పూజాధురంధరుడై కొంత ధర్మం సంపాదన చేసుక శాలివాహన శకం ౧౬౩౦ సర్వధారి సంవత్సరం లగాయతి ౩౧ సంవత్సరం రాజరికం చేసి శాలివాహనశకం ౧౬౬౧ కాళయుక్తి సంవత్సరం యందు కైలాసవాసుడాయెను॥ తర్వాత ఈరాజు పెద్దకొమారుడు లింగనాయకుడు తంత్రకాలం చేసేటప్పుడు
౨౨ సన్నిధానమందు లేక కోకేరి గ్రామంయందు వుండెను.

సురపురం వారు లింగనాయకుని పక్షమై వుండగా రెండో కొమారుడైన సోమలింగనాయకుడు సన్నిధానమందు వుండి వున్నందున ఈరాజును పట్టాభిషిక్తుణ్ని చేసిరి॥— నెం॥౧౪॥ సోమలింగనాయకుడు॥ తదనంతరం లింగనాయనికి ఈరాజు కున్ను నిండా వ్యాజ్యాలు సంస్థానం నిమిత్తం వచ్చినందున కొంచెం దినము

ల లో లింగినాయకుడు స్వర్గస్థుడాయెను. ఈరాజుకు సంస్థానం అనుభవించేసెను.
లో గడచిన్న దమ్ములకు సంస్థానం నిమిత్తం వ్యాజ్యం పడినపుడు ఈ సోమలింగినా
యకుడు సంస్థానంలో వుండిన బాకీద్రవ్యం పగలతీశి ఖర్చుచేసెను. ఆ

ఆసమయమందు శ్రీసరకారు మొగలాయి వారి తట్టునుంచి విమ్మ
తు యిజారకా వారి దండు వచ్చినందున సరకారు వారికి పేషుకషి సంవత్సరానికి ౧౦౦౦౦ యే
డువేలరూపాయలు చొప్పున ఇస్తాను. అనిసమ్మతించి అందుకు పేషుకషి అయిన జామీన్ను
దండుఖర్చులనిమిత్తం రూపాయలున్నా నాపతినందున సమగ్రం తనసరంజామితో కూడా
ఇచ్చి కడతుని లిచినదానికి తనవద్ద వుండిన సామంధికులకు వొలి ఇచ్చెను. ఈరాజు పూర్వం
అగాధంగనుక సంస్థానం మట్టుకు నిలిచెను. శ్రీస వాదా పాత్రల యొక్క నాట్యం మొదలైన
వినోదహాసుఖాలలో సంస్థానంచేస్తావుండెను. లోగడ వాగినగిరియందు పీతాంబరచ
వారి వుండిన మట్టుకు ఉభయసంస్థానాలకు యేమి విరుద్ధం లేకుండా వుండెను. ఇదేప్రకా
రం వారికి కా మాళ్ల సామినాయకుడు సురఘ్యం లో, సోమశజ్జేకనాయకుడు గుడిగుంట
యందు ఖాసా అన్నదమ్ములు చందంబున అభేదంలో వుండి. సామినాయకునికి ॥౧॥ పి
డిమినాయక ॥౨॥ వెంకటాద్రి వెంకటప్పనాయక పేరు ఇద్దరు కా మాళ్లనన్ను ॥౧॥ మంగమ్మ
౨॥ కుచ్చమ్మ పేరు ఇద్దరు కన్యలున్ను. ఈప్రకారం సంతానం కలిగి సుఖంగా సురపురం రాజ్యం
రాజరికం చేస్తా వుండగా దైవకృతం వల్ల సామినాయకుడు నివర్తించెను.

కొంచెం దినములు సామినాయకుని భార్య రుక్మమ్మగారు మందైన
పడ్డాయన్ని పట్టాభిషేకిన్ని చేసి తాను సంస్థానం చెయ్యసాగెను. కడకు రుక్మమ్మగారలంచే
పెను. పెడ్డాయని అత్త సుభద్రమ్మ నమారుదుకు పెడ్డాయన్ని వుంచి తాము ఖారుబారు
చేస్తా గుడిగుంట సంస్థానం మీరదాలా రాజ్యం చేసెను.

పిమ్మట పెద్ద నాయకుడు గతించెను. సుభద్రమ్మ పారిపోయెను. పిడ్డా-
యనికి సంతానం లేనందున అతని తమ్ముడైన మొండితైగై వెంకటప్ప నాయన్ని పట్టాభిషి
క్తున్ని చేసిరి. సజ్జాగ్ సోమలింగ నాయకుడు పిడ్డానాయకుడు కాలంచేసిన సమాచారం విని
గుడిగుంట నుంచి సురపురానికి పోయి వెంకటప్ప నాయన్ని నిండా పొగడించెను. ఉభయ
త్రులకు భేదం పేరుకుండా మరియాద నడిచినందున కొన్నిదినములు అక్కడ వుండి తదనం
౨౨ తరం మొండితైగై వెంకటప్పనాయకుని తోసల వుతేసుకొని గుడిగుంటకు వచ్చెను. సురపు
రంయందు వెంకటప్ప నాయకుడు బాలాద పార్థి కుద్దై రాజరికం చేస్తూ వుండెను.

ఒక దినం సోమలింగ నాయని తల్లి రాయమ్మ మున్ను, సోమలింగ నా-
యన్ని చూచేనిమిత్తం సురపురం నుంచి గుడిగుంటకు వచ్చెను. సోమలింగ నాయకుడు-
వెంకటప్ప నాయనికి యదురుగా బోయి పిలుచుక వచ్చెను. వెంకటప్పనాయకుడు వచ్చి
రాయమ్మ మొదలైనవారి దర్శనం చేసుక నాలుగుదినములు కుశలముతో గుడిగుంటయం
దు వుండెను. సజ్జాగ్ సోమలింగ నాయకునికి సంతానం కలిగినందున బాలునికి సోమస
జ్జాగ్ నాయకుడని అభిధానం కలుగజేసి వుండెను. ఆ చిన్నవాణ్ని వెంకటప్ప నాయకుడు
తనవద్దకూ బో పెట్టుక బంగారు కడియాలు వేసి తనకొమారుడని పామబ నారిఅనే
పేరు బెట్టెను. తనవద్ద వుండిన సామూదిక్కులు అంత మందిసమ్మతి తో చకెలర పంచిదా
నధర్మవులు నానాచేసెను. సోమలింగ నాయనికి నిండాచెప్పక అతని అనుమతి తోకొమా
రున్ని తీసుకొనెను. కొన్నిదినములు వుండి వెంకటప్పనాయకుడు సురపురానికి పోయి
రాజరికం చేస్తూ వుండగా అక్కడ సురపురంలో వుండేగ గురికార మల్లయ్యనేటు. ఇతని
కొమారుడు రాయప్పఅనే వాడు ప్రముఖులు వుండి, వీరికి మొండిగై వెంకటప్పనాయని
కి విరుద్ధం పడి సమస్తం మంది గురికారు మల్లయ్యనేతట్టు ఆయను. వెంకటప్పనాయనియట్ట

సాగకుండా ఆయను. అంత మంది యేకమై వెంకటప్పనాయున్ని ఖైదుచేసినందున ను
రపురంయందు కొంతకాలము దుర్జనులు ప్రబలం అయ్యి/సరి కొంత మందితో మాట్లా
డుకొని గుడిగుంటకు వచ్చిరి. సోమలింగ నాయకుని వద్ద వెంకటప్పనాయకుని ఖిల్లా
కొంత చేసిరి. అందుకు శర్జా నాయకుడు బాలా అసమాధానుడాయను. అంతమం
ది చెప్పిరి గదా బవిరి వెంకటప్పనాయున్ని ఖైదుచేసినాము. మీరు ఒకటికి వచ్చి
నట్లు అయితే బవిరి పరగణామంది అవుతుంది. లేకుంటే స్వారస్యంలేదు. అని చెప్పి
నమీదట అందుకు శర్జా నాయకుడు వారల ప్రయత్నంచేసి బవిరి ప్రాణం విలుక్ష పవలె
మని తన సామాదిక మండలితో నురపురానికి పోయెను. ~~అక్కడబ~~

అక్కడ బవిరి నాయకునికి అక్కడి సామాదికులకు సమాధానంచేసి
పోవలెను అని నిండా ప్రయత్నంచేసెను యత్నం నడువలేదు. అక్కడి నుంచి శలవుతీసుక
వచ్చేటందుకు అసాధ్యం ఆయను. తమ్ముణ్ణి వొక్కడింతలో కొన్నిదినములు కాలవరత-
ణంచేసెను. అక్కడి గుత్తి కాలక్షేమము చేసిన ఆలోచనకు శర్జానాయకుడు రాడు
వెంకటప్పనాయని పక్షపాతంచేస్తాడు మాకుడు భయభ్రష్టత్వం వస్తుంది అని ఆలో
చన చేసి దుర్మార్గులు అవమానదేశ చెయ్యవలెను అని వుండగా శర్జానాయనికి
ఈ వర్తమానం తెలిసి యావత్తు సామాను విడిచి తన శివపూజపెట్టె మట్టుకు తీసు
కొని గుఱ్ఱం మీద స్వారి అయి గుడిగుంటకు వెళ్లిపోయెను. సామాను యావత్తు పోయె
ను. యెల్ల ప్పుప... నివిశి చిక్కినందున అతన్ని ఖైదుచేసిరి. తర్వాతను ఈ వర్తమా
నం సోమలింగ నాయకుడు పోయినది. బవిరి వెంకటప్పనాయకుడు విని అడెగదా
మా అన్నతట్లు నుంచి యేమి మోదాషం లేదు. తుచ్ఛులు అంతా కూడి యేకమై ఈలాక
మన్నాగ్రా నారు. అయితే చింత యేమి ఇప్పుడు యవ్వరి పేరు తియ్యరాదని అంతము

దికి సమ్మతి చేసెను. మల్లయ్యగారి కొడుకున్ను ఇతని కొమారుడు రామయ్యప్ప నున్ను సంహా
రం చేసినారు అదువలన జనానికి సమస్తులకు సమ్మతి పరచెను. సర్జా సోమలింగ నాయ
కుని మీద యవరైన వచ్చి గిల్లాస్తే అది మనస్సున వుంచక పూర్వ ప్రకారం మమ
త చేస్తా వుండెను. ఈ ప్రకారం వక సంవత్సరం రాజ్యం చేసి వుండగా మొగలాయి నాస
రజంగు వారి ఫౌజు వచ్చెను. సదరాయన తమ వద్ద వఖాను వారి మీద నవాబు వుల
చేరి తప్పి పోతూ వుండెను. బవాంరి వెంకటప్ప నాయన్ని పిలుపించి నందున తన ఫౌజు
లు తీసుకొని దండుకు పోయెను. అక్కడ భేటీ అయెను నవాబు చాలా దయ చేసెను.

అంత మంది సంస్థానికులు దండుకు వచ్చిరి. గుడిమంట సర్జా నాయకు
డు రాలేదు అని వారు జూరులో షికార్లు అయినందున ఈ వర్తమానం బవాంరి నా
యకుడు విని వారు జూరులో మనవి చేసెగదా. ఉభయ సంస్థానాలు వకటే నేను వ
చ్చిన తర్వాత అతడు వచ్చినట్టే సర్జా నాయకుడు అసక్తుడు అని నానా విధములు
మనవి చేసుకొనెను. నసుక నవాబు సంతోష పడుతూ సర్జా నాయన్ని పిలుపించేదని
తెలిపెను. సర్జా సోమలింగ నాయకుడు సుఖంగా ధారతనం చేస్తా వుండగా ఇంతలోగా
ముదగల్లు తాలూకా బసాలతు జంగు వారి దండు వచ్చెను. సర్జా నాయన్ని భేటీ
కి రమ్మని చాలా సంతోషంతో 1 హాస్పన్ బేదు జమాదారు సుర పురం నామల్లా
ను పిలుపించినంతట సోమలింగ నాయకుడు నవాబు వారి భేటీకి పోయెను. ముదగల్లు
వద్ద సింగన గుత్తి గ్రామం యందు ముకాము చేసి వుండగా అక్కడ భేటీ తీసుకొని గ్రామంతి
లోగబడి వుండగా సర్జా నాయకుడు నిండా సాహసం చేసి తీసుకొని నందున నవాబు సంతో
షం యిచ్చి ప్రతి సంవత్సరం ఇచ్చే సంస్థానం పేష్కషి ఖండణి మాఫ్ చేసెను గుడ్డంగార
పావుబవాబు మానం చేసె ఫ. ఇంకా నెల దినములు దండు వెంట వుండినట్లు అయితే నవాబు వారు

తాలూకు కవతాళం పరగణా ~~[struck out]~~ జె పాళెగాడు ఇవ్వవలెనని వుండి గజ్జెల నాయకుడు దం
డులో వుండేదానికి ఒప్పుదలలేదు అని కలవృత్తిసుక గుడిగుంటకు వచ్చెను.

ఈప్రకారం సురపురం వారికి వరికిరాము ములు విరుద్ధం లేకుండా వుండెను. బహిం
తి వెంకటప్పనాయకుడు నవాబు నాసరజంగు వారి దండు వెంబడిన కొన్ని సంవత్సరములు
వెంబడి మునిపి ఖైజు ఖర్చులకు రొమ్ము అడగనందున ముందర నవాబు నిండా దయచెయ్య
వలెనని వుండెను. ఇంతలో గాన నవాబు నాసరజంగు గారు కడప కందనూరు మొదలైన ప
ఠాణులతో హాతురై అందున కొన్ని దినములు వాదాం చేతూ వెయివార్ధను ఖాబసాలతు
జంగు వారి తట్టు నుంచి వుండగా ఆ తన్ని కందనూరివాండ్లు కొట్టివేసిరి. పిమ్మట సలా
బతు జంగు వారి వెంబడి బహిరి వెంకటప్ప నాయకుడు వుండెను. వారి మొహిం అయిన
౨౪ తర్వాత నవాబు వారి లో కలవృత్తిసు కాని తమ సురపురం తాలూకులో వచ్చి కొళ్ళకూరు
శ్రీ వంచయందు ముకాము చేసి వుండగా సురపురం యందు సర్వప్రపంచం తట్టిమహాలూ రా
యప్ప అనే వాడు చేస్తూ వుండెను. అతడు వచ్చి బహిరి నాయన్ని పిలుచుక పోతాను. కొన్ని దిన
ములు సురక్షితముగా వుండెను. పిమ్మట మొకాయక బహిరి వెంకటప్పనాయకుడు మృతుడా
యెను. అతనికి సంతానం లేనందున తట్టిమహాలూ రాయప్ప రమణప్పనాయనికొమారుడు పా
మినాయన్ని పట్టాభిషిక్తున్ని చేసెను. లోగడ ఇతని పేరు రామప్పనాయకుడనేది వుండ
గా పట్టాధికారి అయిన మీదట పామినాయకుడనే అభిధానం కల్గెను. సర్వప్రపంచం
తట్టిమహాలు రాయప్ప చేస్తూ వుండెను. అతడు గుడిగుంటకు తగిన పెద్దమనుష్యులను
పంపించి పోమలింగనాయనికిన్ని తమ్మనికిన్ని ఐకమత్యం గుడిగుంట యేహాజేబుకాం తరా
పుమారి ప్రత్నం చేసెను. పిమ్మట పామినాయకుడు క్వాదర నెరి తేసుకోవలెనని ప్రయత్నం చేసి
వచ్చెను. తట్టిమహాలు రాయప్ప మీదవేసేది ద్రోహారోపణచేసి సంహారం చేసెను.—

అతని అన్న సిద్ధరామయ్య అనేవాడు వుండెను. అతన్ని కొట్టివేయించి ఇల్లు దోచుకొనెను. తుప్పదహాలబళ్ల అనేవానికి కారుభారు ఇచ్చెను. కొన్ని దినములు సంస్థానం చేస్తూ వుండగా తిమ్మనభూపాల్లు అనేవాడు అక్కడి ధానాధ్యక్షుడు వుండగా అతని విూద సామినాయకుడు దయచేస్తూ వుండెను. సామినాయనికి దేవదుర్గం సంస్థానం కలిగి నాయకుడుగ నకామాత్రే తిమ్మమ్మను ఇచ్చెను. వివాహం నిండా సమారంభంగా అయెను. ఆదే

ఆదే సంవత్సరం సలాబతుజంగు వారి దండు వచ్చెను. సామినాయకుడు వారి దర్శనానికి పోయెను. అక్కడ వక్క నెల దండులో వుండగా ఇక్కడ సురపురములో పితూరి అంజ్జావేయిం దొరై వెంకటప్పనాయకుడు పాకనాటి సాళ్లె పెద్ద అనేవాడు వుండగా శత్రులు యేకమై అతన్ని సంస్థానం మీద వుంచి సలామచేసిరి. అందులో గురికారం సెరహావాలదారు తట్టు మంది తిరుగబడినందున వారిలో వారికి వ్యాజ్యమైనందున గోపళప్పను తీసుకొని శత్రులు పారిపోయిరి. ఆదే దినం సామినాయకుడు దండు వచ్చి సురపురం త్రువేసించి యథాప్రకారం సంస్థానం చెయ్యసాగెను. శత్రుత్వము చేసిన మందిని శిక్ష చేసెను. సామెంబన్న అనేవాడు వుండగా అతన్ని బహిరి నాయకుడు పెంచి వుండెను. కొన్ని దినములు జరిగిన పిమ్మట సామెంబన్న మీద అవకృప చేసెను. అతని తట్టున నలుబై మంది స్వాతంత్రం కలిగినవారు హుద్దారు సాశప మొదలైన వారు ప్రసిద్ధులై వుండగా సురపురం విడిచి గుడిగుంటకు వచ్చిరి. సురపురం వారికిన్ని గుడిగుంట వారికిన్ని మరిమి వ్యాజ్యం లేకుండా వుండెను. సామినాయకున్ను వారి మీద చాలా దయచేసి నడుపుతా వుండెను. అప్పటప్పటికి వొకరికి వారికి దర్శనమున్ను అవుతా వుండెను. కనకగిరి రంగప్పనాయనికిన్ని గుడిగుంట వారికిన్ని యెన్నడున్ను ద్వేషం కాకుండా వుండెను. రంగప్ప నాయకుడు గుడిగుంటకు వచ్చిన జాగీరోమటింగి

25 నాయకుని దర్శనము చేసుకొని జాగానాయకున్ని కనకగిరికి పిలుచుకపోయి వివాహంబ-

వారు మానములున్ను, గజములున్ను, గుఱ్ఱములున్ను, ౪. ఉపాయములు మొదలైనవి ఇచ్చెను. సర్జానా యకునికి మారుడు సోమసర్జానాయకునికి మారుడు సోమసర్జా నాయన్ను తనవద్దనే నిండా ఆదరణచేసి వుంచుకొనెను. సోమలింగనాయకుడు తనపినతండ్రి శివలింగప్పగారికి మాత్రే నరసింగప్పనాయనికి ఇచ్చి వివాహంచేసి ఉపచారంబులున్నవలసిన సామానులిచ్చెను.

అక్కడినుంచి కుదికుంటకు వచ్చెను. ఈప్రకారం ఆనందంగా రాచరికం చేసెను. తారుభారురాయప్పచేస్తూ వుండెను. ఈ నాయకుడంగా నాప్పుడమైత్రెను. ఈరాజు శాలివాహన శకం ౧౬౬౧ సిద్ధార్థినామసంవత్సరంలగాయతు ౧౬౭౦ ధాతునామసంవత్సరం వరకు ౧౦ సంవత్సరములు ధారతనంచేసి స్వర్గస్థుడాయెను. ఇతని భార్యలు ౧. జావివాళ్లివారిచిన్నది దేవమ్మ ౨. కనకగిరి రంగప్పనాయనికి మాత్రే లక్ష్మమ్మ ౩. గుంతగూళెంవారిచిన్నది పెద్దమ్మ ౪. బెల్లదమురడివారిచిన్నది రంగమ్మ. ఈప్రకారం వుండగా కనకగిరివారిచిన్నది లక్ష్మమ్మకు సోమసర్జా నాయకుడు కలిగివుండగా.

నెం ౧౯. సోమసర్జా నాయకుడు — ఈరాజు తండ్రికాలంచేసేటప్పుడు సన్నిధానమందునలేక కనకగిరి రంగప్పనాయనివద్దకు పోయివుండెను. తండ్రి దైవగతినిపొందినవర్తమానంపోతూనే రంగప్పనాయకుడు అల్లుని పిలుచుకొని కుదికుంటకు వచ్చి నిండా చింతచేసి రాయమ్మ ఆదిచేసుక పట్టభద్రులకు సమాధానంచేసి దివపాలయుద్ధాప్రకారంచేయించి పదిహేనుదినములు అయినతర్వాత సోమసర్జా నాయన్ను పట్టాభిషిక్తున్ని చేసెను. ఉత్సవాలయందు వచ్చినవారు. ౧. సురపురంనుంచి బహిరీ పామినాయకుడున్ను, ౨. దేవదుర్గంసంస్థానం కచ్చినాయకుడున్ను, ౩. జాలిహాళ్లినుంచి రాయసాహేబున్ను, ౪. గలుగుసంస్థానం వెంకటపతినాయకుడున్ను, ౫. కనకగిరి రంగప్పనాయకుడున్ను, ౬. గజేంద్రగడ నలకంఠవారున్ను, ౭. కప్పతాళంమొదలైనదేశాయిలున్ను, ౮. గుంతగూళెంవారున్ను,

